GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : బుధవారం- అక్టోబర్ 01-2025 పేజీలు : 3

## లండన్‌లోని గాంధీ విగ్రహంపై అసభ్యరాతలు

### - తీవ్రంగా ఖండించిన భారత్

**టి మీడియా,సెప్టెంబర్ 30,ఢిల్లీ బ్యూరో :** బ్రిటన్ రాజధాని లండన్‌లోని చారిత్రక టావీస్టాక్ స్క్వేర్‌లో దారుణం జరిగింది. ఆ ప్రఖ్యాత కూడలిలో ఉన్న భారత జాతిపిత మహాత్మాగాంధీ కాంస్య విగ్రహంపై గుర్తు తెలియని వ్యక్తులు పిచ్చిరాతలు రాశారు. మహాత్ముడి విగ్రహంపై అసభ్య వ్యాఖ్యలతో కూడిన రాతలున్న ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ దుశ్చర్యను లండన్‌లోని భారత హైకమిషన్ తీవ్రంగా ఖండించింది. ఈమేరకు ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేసింది.గాంధీజీ జయంతి(అక్టోబరు 2)ని అంతర్జాతీయ అహింసా దినంగా జరుపుకుంటారని, దీనికి సరిగ్గా మూడు రోజుల ముందు ఈ దారుణం జరగడం బాధాకరమని భారత హైకమిషన్ పేర్కొంది. దీన్ని అహింసా వాదంపై జరిగిన హింసాత్మక దాడిగా అభివర్ణించింది. ఈ ఘటన వార్త విని తాము విచారానికి గురయ్యామని తెలిపింది. దీని సమాచారాన్ని వెంటనే స్థానిక అధికార యంత్రాంగానికి చేరవేశామని వెల్లడించింది. గాంధీజీ విగ్రహాన్ని త్వరితగతిన పునరుద్ధరించే అంశంపై సంబంధిత అధికార విభాగంతో సమన్వయం చేసుకుంటున్నామని చెప్పింది.

**దర్యాప్తు చేస్తున్నాం : అధికారులు :** ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలను సేకరించడంపై ఫోకస్ పెట్టామని లండన్ మెట్రోపాలిటన్ పోలీస్, నగర పాలక సంస్థ (క్యామ్‌డెన్ కౌన్సిల్) అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ఆరంభంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ లండన్‌లో పర్యటించారు. ఆ సందర్భంగా ఆయన బస చేసిన హొటల్ వద్ద పలువురు ఖలిస్థానీలు నిరసనకు దిగారు. దాన్ని 'భద్రతా

మిగతా 2లో

## పెద్ద చెరువును కమ్మేస్తున్న

# కబ్జాదారులు






### - చోద్యం చూస్తున్న అధికారులు

**టి మీడియా,సెప్టెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో** : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని పెద్దచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లు ఆక్రమణకు గురవుతున్నా కూడా రెవెన్యూ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు. దీని కారణంగా చర్యలు తీసుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దాదాపు 30 ఎకరాల చెరువు ప్రాంతం కబ్జాకు గురవడం ఇక్కడి స్థానిక రైతులు, పర్యావరణవేత్తలలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఈ నీరు లే-అవుట్లలోకి రాకుండా స్థిరాస్తి వెంచర్ ప్రతినిధులు అడ్డుకట్ట వేయడంతో చెరువుకు అనుబంధంగా ఉన్న పొలాలన్నీ నీట మునిగాయి. ఈ నేపథ్యంలో పంట నష్టపోయిన రైతులు తీవ్ర ఆగ్రహంతో అడ్డుకట్టను తొలిగించారు. హెచ్?ఎండీఏ అధికారులేమో ఇది ఎఫ్?టీఎల్? పరిధిలో లేదు. ఈ కారణంగా కలెక్టర్? నుంచి నిరభ్యంతర పత్రం వస్తే లే-అవుట్?కు అనుమతి ఇస్తామని అధికారులు అంటున్నారు. ఎఫ్‌టీఎల్‌పై సంయుక్త సర్వే నిర్వహిస్తామని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.

**పటాన్ని మార్చేసి :** తుక్కుగూడ సమీపంలోని రావిర్యాల అవుటర్? రింగు రోడ్డు దగ్గరలోని పెద్ద చెరువు భూములు స్థిరాస్తి వెంచర్లకు అనువుగా ఉంటాయని కొందరు అక్రమార్కులు కన్నేశారు. పదేళ్ల క్రితం చెరువు విస్తీర్ణం 1224 ఎకరాల నుంచి 884.20 ఎకరాలకు అధికారులు తగ్గించారు. 2016లో చెరువు చిత్రపటాన్ని మార్చేసి 855 ఎకరాలేనని తేల్చారు.ఇదే అదనుగా స్థిరాస్తి వ్యాపారులు ఎఫ్?టీఎల్?, బఫర్? జోన్లను కలిపేసుకుని రహదారులు నిర్మించి, విద్యుత్? స్తంభాలను ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయించారు. భారీగా వర్షం కురిసినప్పుడు చెరువు నీరంతా ఈ వెంచర్లలోకి రావడంతో కొనుగోలు చేసినవారు ఇళ్లు కట్టుకునేందుకు ముందుకు రావడం లేదు.

**హద్దులు చెరిపేసి సర్దార్?నగర్?**

రావిర్యాల మధ్యలోని పెద్దచెరువు కింద కొంగర, ఆదిభట్ల, పటేల్?గూడ గ్రామాల్లో వందల ఎకరాలు సాగు చేస్తున్నారు. పదేళ్ల క్రితం కొన్ని వెంచర్లకు ప్రయేజనం కల్పించేందుకు ఏకంగా చెరువు హద్దులను అధికారులు మార్చేశారు. ఔటర్? రింగ్? రోడ్డు లోపల చెరువు ఉండగా వెలుపుల ఉన్నట్టు డ్రాఫ్ట్? నోటిఫికేషన్?లో మార్చారు. ఆ తర్వాత 30 ఎకరాల మేరకు ఎఫ్?టీఎల్?, బఫర్?జోన్లు అక్రమార్కుల ఖాతాలోకి వెళ్లాయి. ఈ భూముల ప్రస్తుత మార్కెట్? ధర రూ.450 కోట్లు ఉంటుంది. చెరువు సరిహద్దు విషయమై ఇరిగేషన్? శాఖ ఏఈఈ గోవింద్? నాయక్?ను వివరణ కొరగా అవుటర్? లోపలే అవుటర్? లోపలే చెరువుందని స్పష్టం చేశారు.

**చట్టం ఏం చెబుతోంది..?**

చెరువులు ఇతర నీటి వనరులను కాపాడటం అనేది పర్యావరణ సమతుల్యతకు అత్యంత ముఖ్యమైనది. ఎఫ్?టీఎల్? అనేది చెరువు పూర్తిగా నిండినప్పుడు నీరు పరిమితిని దాటినట్టుగా సూచిస్తుంది. ఈ ఎఫ్?టీఎల్? పరిధిలో అలాగే దాని చుట్టూ ఉన్న బఫర్ జోన్‌లో ఎలాంటి నిర్మాణాలు లేదా అభివృద్ధి కార్యకలాపాలు చేపట్టడం చట్ట విరుద్ధం.హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్‌లోని చెరువుల రక్షణ కోసం గతంలో హైకోర్టు ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసినప్పటికీ, మహేశ్వరం పెద్ద చెరువు విషయంలో అధికారుల ఉదాసీనత సమిష్టి నిర్ణయం లేకపోవడం చట్టాల అమలు ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది.

## ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు

### కోస్తాంధ్ర అంతటా ఎల్లో అలర్ట్



**టి మీడియా, సెప్టెంబర్ 30, అమరావతి బ్యూరో :** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఉత్తర కోస్తా మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 నుంచి 7.6 కిలోమీటర్ల మధ్య విస్తరించింది. బంగాళాఖాతం మధ్య ప్రాంతాలలో అల్పపీడన ప్రాంతం ఏర్పడే అవకాశం ఉంది. ఇది గురువారం పశ్చిమ వాయవ్య దిశగా కదిలి పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న వాయవ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలుపుతున్నారు.ఇది అక్టోబర్? 3న ఉదయానికి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా-ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలను దాటే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. వీటి ఫలితంగా ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీవర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముందని నిపుణులు వివరిస్తున్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల కురిసే అవకాశముంది. ఉత్తర కోస్తా పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది 24 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో ఉత్తరకోస్తాలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు దక్షిణ కోస్తా ప్రాంతంలో కొన్నిచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కోస్తాంధ్ర అంతటా ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

మిగతా 3లో

## తెలంగాణలో ఎన్నికల కోడ్

### రూ.50 వేలు దాటితే ఆధారాలు చూపాల్సిందే



**టి మీడియా,సెప్టెంబర్ 30, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో స్థానిక సమరానికి తెరలేవడంతో సోమవారం నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చింది. హైదరాబాద్?, మేడ్చల్?-మల్కాజిగిరి మినహా మిగతా జిల్లాల్లో నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**ముఖ్యాంశాలు ఇవే**

ఎన్నికల నిర్వహణతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంబంధమున్న అధికారుల బదిలీలు, పోస్టింగ్‌లపై నిషేధం ఉంటుంది. ఎవరైనా అధికారి బదిలీ అవసరమని భావిస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలి. కోడ్ ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్లు ఉపయోగించరాదు. ఊరేగింపులు, బహిరంగ సభలు జరపకూడదు. మంత్రులు, ఇతర అధికారులు కొత్త పథకాలు లేదా ప్రాజెక్టులకు ఎలాంటి ఆర్థిక గ్రాంట్‌లను, వాటికి సంబంధించిన వాగ్దానాలను ప్రకటించకూడదు.ఎక్కడ శంకుస్థాపనలు చేయడానికి వీలేదు. మంత్రులు అధికారిక యంత్రాంగాన్ని, వాహనాలను వినియోగించరాదు. ఎవరైనా అధికారి, సిబ్బంది మంత్రిని కలిస్తే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్-218లో పేర్కొన్న విధంగా సర్వీసు నిబంధనలను ఉల్లంఘించినట్లు భావించి క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలి. ఎన్నికలు ప్రకటించిన సమయం నుంచి మంత్రులు ఇతర అధికారులు విచక్షణ నిధుల నుంచి గ్రాంట్లు/చెల్లింపులను మంజూరు చేయరాదు. గృహ నిర్మాణ పథకం మంజూరై, పని ప్రారంభిస్తే, లబ్ధిదారులకు నిబంధనల ప్రకారం సహాయం అందాలి. ఈ ఎన్నికలు పూర్తయ్యేవరకు కొత్త నిర్మాణాలను చేపట్టడం లేదా కొత్త లబ్ధిదారులకు సహాయాన్ని మంజూరు చేయరాదు. ఎన్నికలు ప్రకటించిన తర్వాత ఉద్యోగ కార్డుదారులు పనిని డిమాండ్ చేస్తే, కొనసాగుతున్న పనిలో వారికి 'ఉపాధి హామీ'లో పనిని

## కరూర్ తొక్కిసలాట ఘటన


### -యూట్యూబర్ సహా ముగ్గురు అరెస్టు

**టి మీడియా,సెప్టెంబర్ 30, కరూర్:** నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత విజయ్ ప్రచార సభలో జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన ఇప్పటికే పలువురిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే ఇప్పటి వరకు పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ ఘటనకు బాధ్యుడిగా పేర్కొంటూ టీవీకే పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా మథియాళన్, కార్యకర్త పౌన్‌రాజ్, యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్?ను పోలీసులు అరెస్ట్ చేశారు.కరూర్‌లో 27న జరిగిన విజయ్? ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో పిల్లలతో సహా 41 మంది మరణించారు. ఈ విషయంలో అదే రోజు కరూర్ నగర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్, పార్టీ కరూర్ జిల్లా కార్యదర్శి మథియాళన్?పై కేసు నమోదు చేశారు. హత్యాయత్నం, ప్రజా భద్రతకు ముప్పు కలిగించడం సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆ తర్వాత ఎవరినీ అరెస్ట్ చేయలేదు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో దిండిగల్? జిల్లాలోని కుజిలియంబరై సమీపంలో మథియాళన్?ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదిలా ఉండగా తొక్కిసలాట ఘటన తర్వాత నుంచి మథియాళన్ పరారీలో ఉన్నట్లు సమాచారం. అరెస్ట్ చేసిన తర్వాత మథియాళన్ సోమవారం రాత్రే న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు. అనతరం జైలుకు తరలించేకు ఏర్పాటు చేశారు. అయితే టీవీకే జనరల్ సెక్రటరీ బుస్సీ ఆనంద్?ను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.అయితే మథియాళన్?ను ఆశ్రయం కల్పించారనే ఆరోపణలతో టీవీకే కార్యకర్త పౌన్‌రాజ్‌ను మంగళవారం ప్రత్యేక పోలీసు బృందం అరెస్ట్ చేసింది. అలాగే తప్పుడు



వార్తలను ప్రచారం చేస్తున్నందుకు తమిళ యూట్యూబర్ ఫెలిక్స్ జెరాల్డ్ అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. పుకార్లను వ్యాప్తి చేశారనే ఆరోపణలతో పోలీసులు 20 మందికి పైగా కేసులు నమోదు చేశారు.మరోవైపు నామక్కల్?లో టీవీకే నిర్వహించి ప్రచారానికి సరైన ఏర్పాట్లు చేయలేదని ఆరోపిస్తూ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు భారత న్యాయ సంహితలోని సెక్షన్ 189(2), 126(2), 292, 285 కింద నమోదు చేశారు. ఈ కేసులో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, నామక్కల్ పశ్చిమ జిల్లా కార్యదర్శి సతీశ్ కుమార్‌తో పాటు 10 మందిపై కేసు నమోదైంది.విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. 'ర్యాలీ సెప్టెంబర్ 27 ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. కానీ ఆలస్యమైంది. ఉదయం 11 గంటలకే భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చారు. మధ్యాహ్నం విజయ్ రావాల్సి ఉంది కానీ ఆయన

మిగతా 3లో




## పేదల ఇళ్లకు రూపాయి ఫీజు

### - ప్రభుత్వం కీలక నిర్ణయం

**టి మీడియా,సెప్టెంబర్ 30, అమరావతి బ్యూరో :** పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్లు నిర్మించుకోవడంలో పెద్ద అడ్డంకిగా నిలిచిన అనుమతుల ఫీజులను ప్రభుత్వం గణనీయంగా తగ్గించింది. పట్టణాలు, నగరాల్లో 50 చదరపు గజాల్లోపు విస్తీర్ణంలో నిర్మించుకునే ఇళ్లకు అనుమతి ఫీజు రూపాయి మాత్రమే ఉంటుందని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పురపాలక శాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

**ఎందుకు ఈ నిర్ణయం**

రాష్ట్రంలో ఏటా సుమారు 35 వేలకుపైగా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు జారీ అవుతున్నాయి. వీటిలో 25 నుంచి 30% ఇళ్లు పేద, మధ్య తరగతి కుటుంబాలవే. ఇప్పటివరకు ఈ ఇళ్లకు అనుమతులు తీసుకోవడానికి రూ.3 వేలు నుంచి రూ.4 వేల వరకు చెల్లించాల్సి వచ్చేది. ఈ భారం తగ్గించేందుకు, పేదలకు సహాయం చేసేందుకు ప్రభుత్వం రూపాయి ఫీజు విధానం అమల్లోకి తెచ్చింది. దీని వల్ల ప్రజలకు ఏటా రూ.6 కోట్ల వరకు భారం తప్పనుంది.

**ఎలా అనుమతులు పొందాలి?**

ఇంటిని నిర్మించుకోవాలనుకునే వారు దరఖాస్తుతోపాటు ఇంటి నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్‌ను ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. రూపాయి ఫీజు చెల్లించగానే అనుమతి సిద్ధమవుతుంది. ఈ విధానం వల్ల అధికారుల వద్దకు తిరగాల్సిన అవసరం లేకుండా, అవినీతికి అవకాశం లేకుండా ఉంటుంది.

**ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ అవసరం లేదు**

50 చదరపు గజాల్లోపు ఇళ్ల నిర్మాణాలకు ఇతర పెద్ద భవనాల మాదిరి పనులు పూర్తయ్యాక ధ్రువీకరణ తీసుకోవాల్సిన అవసరం లేదు. ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను పట్టణ ప్రణాళిక విభాగం నుంచి పొందాల్సిన పని కూడా ఉండదు. ఇందుకోసం ప్రభుత్వం నిబంధనల్లో సవరణలు చేసింది.

**రాయితీ వర్తించని సందర్భాలు:** ఇళ్ల నిర్మాణానికే ఈ రూపాయి ఫీజు వర్తిస్తుంది. అదే స్థలంలో దుకాణాలు లేదా వాణిజ్య కట్టడాలు నిర్మిస్తే యథావిధి ఫీజులు చెల్లించాలి. అలాగే, 60 చ.గజాల స్థలాన్ని 50 గజాలకు కుదించి ఇల్లు నిర్మించాలనుకున్నా కూడా ఈ రాయితీ వర్తించదు.

మిగతా 3లో



## శ్రీలంక జైల్లో మత్స్యకారులు

### - ప్రభుత్వం సహకారంతో క్షేమంగా ఇంటికి

**టి మీడియా, సెప్టెంబర్ 30, కాకినాడ :** సముద్రంలోకి చేపల వేటకు వెళ్లి శ్రీలంకలో పట్టుబడ్డ కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు తిరిగి స్వస్థలాలకు చేరుకున్నారు. కూటమి ప్రభుత్వ చొరవతో మత్స్యకారులు శ్రీలంక జైలు నుంచి విడుదలయ్యారు. శ్రీలంక జాఫ్నా జైలు నుంచి నలుగురు మత్స్యకారులు కాకినాడ చేరుకున్నారు. నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా పొరపాటున శ్రీలంక సముద్ర జలాల్లోకి ప్రవేశించి, 52 రోజులు అక్కడి జైల్లో ఉన్న కాకినాడ మత్స్యకారులు ఎట్టకేలకు కుటుంబ సభ్యుల చెంతకు చేరారు.ఆగస్టు 4న కాకినాడలోని జగన్నాథపురం ప్రాంతానికి చెందిన బ్రహ్మానందం సహా మరో ముగ్గురు మత్స్యకారులను అక్రమంగా తమ సముద్ర జలాల్లోకి ప్రవేశించారన్న కారణంతో శ్రీలంక కోస్ట్‌గార్డ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని జాఫ్నా జైల్లో నిర్బంధించారు.కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ శ్రీలంకలోని

మిగతా 3లో

## ముగిసిన వర్షాకాలం

### ఈ ఏడాది 8 శాతం ఎక్కువ వానలు

### - భారత వాతావరణ శాఖ వెల్లడి

**టి మీడియా,సెప్టెంబర్ 30,ఢిల్లీ బ్యూరో :** దేశంలో 4 నెలల రుతుపవన కాలం తో ముగిసింది. ఈ సీజన్‌లో సాధారణం కన్నా 8 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది. మేఘ విస్ఫోటనాలు, కొండచరియలు విరిగిపడటం వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పటికీ ఈ రుతుపవనకాలం విజయవంతమైందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మొహపాత్ర తెలిపారు.

**దేశంలో వర్షపాతం ఎలా ఉందంటే?**

భారత వాతావరణ శాఖ ప్రకారం ఈ ఏడాది దేశవ్యాప్తంగా వర్షాలు ఎలా కురిశాయంటే?సాధారణంగా మన భారతదేశంలో వర్షాకాలంలో 868.6 మి.మీ వర్షం కురవాలి. కానీ ఈ ఏడాది ఏకంగా 937.2 మి.మీ వర్షపాతం కురిసింది. అంటే 8 శాతం ఎక్కువగా వర్షాలు కురిశాయి.ఇక తూర్పు, ఈశాన్య భారతదేశాల విషయానికి వస్తే ఈ ఏడాది 1089.9 మి.మీ వర్షం కురిసింది. ఇది సాధారణంగా ఆ ప్రాంతంలో కురిసే (1367.3 మి.మీ) వర్షపాతం కంటే 20 శాతం తక్కువ కావడం గమనార్హం. ఇక బిహార్?, అరుణాచల్?ప్రదేశ్?, అసోం, మేఘాలయల్లో లోటు వర్షపాతం నమోదైంది.1901వ సంవత్సరం తరువాత తూర్పు, ఈశాన్య భారతదేశాల్లో రెండో అత్యల్ప వర్షపాతం నమోదు అయ్యింది. 2013లో ఇక్కడ అత్యల్ప వర్షపాతం (1065.7 మి.మీ) కురిసింది. ముఖ్యంగా 2020 నుంచి ఈ ప్రాంతంలో వర్షపాతం క్రమంగా తగ్గుతున్న ధోరణి కనిపిస్తోంది. మొత్తంగా చూసుకుంటే ఈ ప్రాంతంలో గత 20 ఏళ్లలో వర్షపాతం తగ్గుతోందని అధ్యయనాలు కూడా చ రా వి న స్త న్నా ం ు ు . వా య ు ు వ్య భారతదేశంలో ఈ ఏడాది 747.9 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది సాధారణం 587.6 మి.మీ కంటే 27.3 శాతం ఎక్కువ. ఈ ప్రాంతంలో 2001 తర్వాత ఇది అత్యధికం. 1901 నుంచి చూసుకుంటే ఇది ఆరో అత్యధిక వర్షపాతం.వాయువ్య భారతదేశంలోని అన్ని జిల్లాల్లో జూన్?, ఆగస్టు, సెప్టెంబర్?లలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యింది.మధ్య భారతదేశంలో ఈ నాలుగు నెలల్లో 1125.3 మి.మీ వర్షపాతం నమోదు అయ్యింది. ఇది సాధారణం (978 మి.మీ) కంటే 15.1 శాతం ఎక్కువ.ఇక దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం (716.2 మి.మీ) కంటే 9.9 శాతం ఎక్కువ వర్షపాతం నమోదు అయ్యింది.



**మరింత భారీగా వర్షాలు కురిసే అవకాశం!**

రుతుపన కాలం ముగిసినప్పటికీ, ఇకపైనా దేశవ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ముఖ్యంగా వాయువ్యంలోని కొన్ని ప్రాంతాలు మినహా, భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో అక్టోబర్? నుంచి డిసెంబర్? వరకు వర్షాలు సాధారణం కంటే ఎక్కువ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

పంజాబ్? గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా వరదలను చవిచూసింది. హిమాచల్?ప్రదేశ్, ఉత్తరాఖండ్?, జమ్మూకశ్మీర్లో భారీ వర్షాల ధాటికి, ఆకస్మిక వరదలు, కొండ చరియలు విరిగిపడడం వలన మౌలిక సదుపాయాలు భారీగా దెబ్బతిన్నాయి. చాలా మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.

నెలలవారీగా చూసుకుంటే, భారతదేశంలో జూన్?లో సాధారణం కంటే 8.9 శాతం, జులైలో 4.8 శాతం, ఆగస్టులో 5.2 శాతం, సెప్టెంబర్?లో 15.3 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదైంది.మన దేశంలో వ్యవసాయానికి రుతుపవనాలే ప్రధాన ఆధారం. ఇవి దేశ జనాభాలో 42 శాతం మందికి జీవనాధారంగా నిలుస్తున్నాయి. అంతేకాదు దేశ జీడీపీకి రుతుపవనాలు 18.2 శాతం మేర దోహదం చేస్తున్నాయి. తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను ఈ రుతుపవనాలే నింపుతున్నాయి.బిహార్?లో? తుది ఓటరు జాబితాను విడుదల చేసిన ఈసీ- త్వరలోనే ఎన్నికల షెడ్యూల

మిగతా 3లో

# నదిలో దూకి యూట్యూబర్ ఆత్మహత్య



**టీ మీడియా, సెప్టెంబర్ 30 ,సంగారెడ్డి :** ఓ యూట్యూబర్ మంజీరా నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మండలం శివంపేట బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. యూట్యూబర్ ఆత్మహత్య చేసుకున్న దృశ్యాలు అక్కడున్న సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి.ఓ యువకుడు శివంపేట బ్రిడ్జిపై మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు కారు ఆపాడు. అనంతరం కారులో నుంచి దిగి.. రెయిలింగ్‌పై నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నదిలోకి దూకి సూసైడ్ చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.మృతుడిని జోగిపేట ఇందిరా నగర్ కాలనీకి చెందిన లోకేశ్‌గా పోలీసులు గుర్తించారు. ఏడాది క్రితం నుంచి క్లింకర అనే యూట్యూబ్ చానెల్‌ను లోకేశ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. లోకేశ్ ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మెట్ల మార్గం ఏర్పాటు చేయాలి



**టీ మీడియా, సెప్టెంబర్ 30 , చిన్న చింతకుంట** :దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం శ్రీ శ్రీ కురుమూర్తి దేవస్థానం అమ్మపురం గ్రామం స్వామి వారి కొండపై నుండి దిగుడు మెట్లు మార్గం దేవస్థాన ఆఫీసు వెనక నుండి మార్గము చెయ్యాలని శ్రీ శ్రీ కురుమూర్తి స్వామి ఉత్సవములు జరుపు విషయంలో కొండపై నుండి భక్తులు కిందికి వచ్చే మార్గం రాజగోపురం వద్దకు రాగానే కొండపైకి వెళ్లే భక్తులు కొండ కిందికి వచ్చే భక్తులు ఎదురు ఎదురుగా వచ్చి తొక్కిసలట ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది కావున కిందికి వచ్చే మెట్ల మార్గం ప్రస్తుత దేవస్థాన ఆఫీసు వెనక నుండి తక్షణ మెట్ల మార్గం ఏర్పాటు చేస్తే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రమాదాలు జరగకుండా సంవత్సరం పొడవునా అమావాస్య పౌర్ణమి ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఉంటుంది కావున దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి,ఈఓ చొరవ తీసుకొని దిగుడు మెట్లు మార్గం దేవస్థానం ఆఫీస్ వెనుక నుండి మార్గం ఏర్పాటు తక్షణమే నిర్ణయం చేయగలరని కోరారు. పై విషయాన్ని దేవాలయ చైర్మన్ , ఈఓ తక్షణమే మెట్ల మార్గం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ. కురువ రమేష్ , మండల శ్రీకృష్ణ, జట్టెం కృష్ణయ్య, మల్లేష్, జే. వినోద్ కుమార్, మాసన్న, శంకర్, టి.సతీష్ వెంకటేష్ ,సాయి పాల్గొన్నారు.

# వరద ఉధృతి కి వ్యక్తి గల్లంతు

**టీ మీడియా ,సెప్టెంబర్ 30, కౌకుంట్ల:** దేవరకద్ర నియోజకవర్గంలో కౌకుంట్ల మండల కేంద్రం నుండి ఇస్రంపల్లికి వెళ్లే రహదారిపైగల వాగుపై మంగలి రమేష్ ప్రయాణిస్తూ, కౌకుంట్ల– ఇస్రంపల్లి గ్రామాల మధ్య జల వాగులో భారీ వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇస్రంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వాగులో గల్లంతు అయ్యారు. ఒకరు దొరికారు. ఇంకొకరు కనిపించడం లేదు. జాడ వెతుకుతున్నారు. వరద ఉధృతికి ప్రమాదవ శాత్తూ కొట్టుకుపోయిన సమాచారం తెలుసుకుని, ఘటనా స్థలానికి చేరుకొని గాలింపుఎస్ డి ఆర్ ఎఫ్ చర్యలను పర్యవేక్షించి, ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో మాట్లాడి, గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

# రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర

## జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి



**టి మీడియా, సెప్టెంబర్ 30,వనపర్తి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది కీలక పాత్ర ఉంటుందని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వారి బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు రిటార్జింగ్ అధికారులది కీలక బాధ్యత ఉంటుందని తెలిపారు. స్థానిక ఎన్నికలు వనపర్తి జిల్లాలో రెండు విడతల్లో నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడత ఎన్నికల నిర్వహణకు అక్టోబర్ 9న నోటిఫికేషన్ విడుదల చేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదే అన్నారు. అంతకంటే ముందుగానే రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని తగిన సిబ్బంది, గోడ గడియారం, వంద మీటర్ల హద్దు సూచించే బౌండరీ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. నోటిఫికేషన్ ను ఆర్ఓ కార్యాలయం, కలెక్టరేట్ నోటీస్ బోర్డు పై పెట్టాల్సి ఉంటుందన్నారు. మొదటి విడత ఎన్నికలకు అక్టోబర్ 9 నుండి 11వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుంది. రెండవ విడత ఎన్నికలకు అక్టోబర్ 13 నుండి 15వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుంది. నాలినేషన్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయించాలని, నామినేషన్ పత్రంలో అభ్యర్థి ఏమైనా తప్పులు చేసిన, సంతకాలు లేకున్నా, తగిన ధృవ పత్రాలు జత చేయకున్నా రిటర్నింగ్ అధికారి గుర్తించి సరి చేయించాలని, నామినేషన్ సాధ్యమైనంత వరకు రిజెక్ట్ కాకుండా చూడాలని ఆదేశించారు. ఏదైనా ధ్రువపత్రం జతచేయని పక్షంలో నిర్దుష్ట సమయంలో అభ్యర్థికి నోటీస్ జారీ చేయాలని, సకాలంలో ధృవీకరణ పత్రం సమర్పించని పక్షంలో మాత్రమే నామినేషన్ రిజెక్ట్ చేయాలని సూచించారు. నామినేషన్ వేసేందుకు 100 మీటర్ల పరిధిలో కేవలం ఒకే ఒక వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుంది. నామినేషన్ వేసేందుకు ఆట. ఓ గదికి ముగ్గురు కన్నా ఎక్కువ మంది వెళ్లడానికి వీలు లేదని నియమావళి వివరించారు.నామినేషన్ ఉపసంహరణ అనేది నిర్దిష్ట తేదీ నాడు నిర్దిష్ట సమయంలో మాత్రమే ఉపసంహరణకు అనుమతి ఇవ్వాలని సూచించారు. గుర్తులు కేటాయింపు అనేది సైతం నిబంధనలకు అనుగుణంగా కేటాయించాల్సి ఉంటుందని తెలిపారు. గుర్తులు కేటాయింపు విషయంలో గుర్తింపు పొందిన పార్టీల గుర్తులు బి.ఫారం ఇచ్చిన అభ్యర్థులకు కేటాయించి స్వతంత్ర అభ్యర్థుల విషయంలో అభ్యర్థి పేరుకు తెలుగు అక్షరాలకు అనుగుణంగా గుర్తులు కేటాయించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులది చాలా కీలక పాత్ర ఉంటుందని, అందువల్ల ఎన్నికల నియమావళి ప్రతి పేజీ ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలు నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్, ఆర్డీఓ సుబ్రమణ్యం, రిటర్నింగ్ అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పుట్ట ఆంజనేయులు ను పరమార్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు



**టీ మీడియా ,సెప్టెంబర్ 30, వనపర్తి బ్యూరో** : ఈ మధ్యనే సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు సతీమణి మరణించిన విషయం తెలిసిందే. అయితే మేము సకాలంలో వనపర్తిలో లేకపోవడంతో ఆ రోజు కార్యక్రమానికి హాజరు కాలేకపోయినందున మంగళవారం ఆంజనేయులు సి.పి.ఎం ఆఫీసులో ఉన్నారనీ తెలుసుకుని, పార్టీ ఆఫీసుకు వెళ్ళి కలిసి పరమార్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారి సతీమణి పార్తివ దేహాన్ని మెడికల్ కాలేజీకి ఇచ్చినందున వేలమంది విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే విధంగా ఆమె చనిపోయిన బ్రతికి ఉన్నట్లేనని, ఆంజనేయులు సమాజ స్ఫూర్తికి మేమంతా అభినందించడం జరిగిందని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డా" సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు గణపురం కృష్ణ, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి దేవరకొండ లతక్క, ప్రజా సంఘ నాయకులు %₹.% శ్యామ్, దయానంద్ ముదిరాజ్, వెంకటేశ్వర్లు, గౌని కాడి యాదయ్య, గంధం భరత్, తదితరులు పాల్గొన్నారు.

# లండన్‌లోని గాంధీ విగ్రహంపై అసభ్యరాతలు

ఉల్లంఘన'గా భారత్ అభివర్ణించింది. ఎస్ జైశంకర్ బస చేసిన హెూటల్ వద్దకు నిరసనకారులను అనుమతించడాన్ని తప్పుపట్టింది.

**గాంధీజీలా చేసిన కాలేజీ సమీపంలో ఏర్పాటు**

మహాత్మా గాంధీ ఉన్నత విద్య కోసం 1888 సంవత్సరంలో భారత్ నుంచి లండన్‌కు వెళ్లారు. ఆయన 1888 సంవత్సరం నవంబరు 6న యూనివర్సిటీ కాలేజ్ లండన్(యూసీఎల్)లో లా కోర్సులో చేరారు. భారత చట్టాలపై అక్కడ అధ్యయనం చేశారు. ఈ కాలేజీలో చదువుకున్న ఇతర ప్రముఖుల్లో నోబెల్ గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ కూడా ఉన్నారు. బ్రిటన్ కేంద్రంగా పనిచేసే భారతీయ సంస్థ 'ఇండియా లీగ్' మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని తయారు చేయించింది. దీన్ని ఫ్రెడ్డా బ్రిలియంట్ అనే శిల్పి చెక్కారు. 1968 సంవత్సరంలో లండన్‌లోని టావీస్టాక్ స్క్వేర్‌లో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశం యూనివర్సిటీ కాలేజ్ లండన్(యూసీఎల్)కు సమీపంలోనే ఉంటుంది. ఈ కాలేజీలో లా చదువుకొని మహా మనిషిగా ఎదిగిన గాంధీజీని గౌరవించేందుకే ఆయన విగ్రహాన్ని టావీస్టాక్ స్క్వేర్‌లో ఏర్పాటు చేశారు.

**టావీస్టాక్ స్క్వేర్‌లో మరెన్నో శాంతి స్మారకాలు**

తదనంతర కాలంలో టావీస్టాక్ స్క్వేర్ చుట్టూ వివిధ శాంతి స్మారకాలు ఏర్పాటయ్యాయి. జపాన్‌లోని హిరోషిమాకు చెందిన అణుబాంబు దాడి బాధితుల స్మారకార్థం నాటిన ఒక చెర్రీ చెట్టు, 1986లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శాంతి సంవత్సరం సందర్భంగా నాటిన ఒక ఫీల్డ్ మేపుల్ చెట్టు ఈ స్క్వేర్‌లో ఉన్నాయి. 1995లో టావీస్టాక్ స్క్వేర్‌లో గ్రానైట్‌తో ఒక స్మారకాన్ని నిర్మించారు. మత విశ్వాసాల ప్రాతిపదికన యూకే సైన్యంలో చేరడానికి నిరాకరించిన వ్యక్తుల స్మారకార్థం దీన్ని ఏర్పాటు చేశారు. ఇవన్నీ ఉండటం వల్లే టావీస్టాక్ స్క్వేర్‌ను లండన్‌కు చెందిన శాంతి వనం (పీస్ పార్క్)గా పిలుస్తారు.

# వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

## - తిరుమల తరహాలోనే వాహన సేవలు

**టీ మీడియా, సెప్టెంబర్ 30 , రాజన్న సిరిసిల్ల:** కార్మిక క్షేత్రమైన రాజన్న సిరిసిల్లజిల్లాకేంద్రంలోకొలువైనశ్రీశాలలక్ష్మీవేంకటేశ్వరస్వామిఆలయంలోబ్రహ్మోత్సవాలుఘనంగాప్రారంభమయ్యాయి. స్నపన తిరుమంజనంతో మొదలైన ఉత్సవాలు.. అక్టోబర్ 8వ తేదీ వరకు సాగనున్నాయి. అయితే, ఇక్కడ ఉత్సవాలు తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలోనే ఉత్సవాలు నిర్వహించడం విశేషం. స్వామివారి వాహనసేవలు సైతం జరుగుతాయి. భారీ రథోత్సవం ఇక్కడ ప్రత్యేకత.ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆలయంలో ఆరాధన, సేవాకాలం, బాలభోగం, నివేదన, శాత్తుమురై కార్యక్రమాలు సాగాయి. ఆ తర్వాత శాంతిపాఠం, యాగశాల ప్రవేశం, ద్వారతోరణం, ధ్వజకుంభారాధన, చతుస్థానార్చన, మూర్తిమంత్ర హెూమం, ధ్వజారోహణ, గరుడ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, భేరీపూజ, దేవతాహ్వానం, హెూమం, నివేద, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. ఆ తర్వాత శేషవాహనంపై స్వామివారు విహరించారు.అక్టోబర్ 1న ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమాలు, పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజలుంటాయి. సాయంత్రం స్వామివారు హంసవాహనంపై శ్రీశాల వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారు. దసరా రోజున అంటే అక్టోబర్ 2న ఉదయం స్వామివారు సింహవాహన సేవ జరుగుతంది. సాయంత్రం అశ్వవాహనంపై స్వామివారు విహరిస్తూ సిరిసిల్ల మానేరు నదీ తీరం వద్దకు చేరుకుంటారు. అక్కడ శమీ దర్శనం ఉంటుంది. 3న ఉదయం స్వామివారు తనకు ప్రీతికరమైన గరుడ వాహనంపై విహరిస్తారు. అలాగే, ఎదుర్కోలు ఉత్సవం, కల్యాణం వేడుక జరుగుతుంది.రాత్రి హనుమంత వాహనంపై విహరిస్తారు. 4న ఉదయం సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం చంద్రప్రభ వాహనాలపై నుంచి భక్తులను అనుగ్రహిస్తారు. 5న ఆండాళ్ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ కార్యక్రమం, రాత్రి గజవాహనసేవ, 6న రాత్రి పొన్నవాహనసేవ ఉంటుంది. 7న పౌర్ణమి రోజున ఉదయం నుంచి స్వామివారు రథంపై దర్శనం ఇస్తారు.



సాయంత్రం 5 గంటలకు రథోత్సవం ఉంటుంది. రాత్రి అశ్వవాహన సేవ ఉంటుంది. ఉత్సవాల్లో చివరి రోజైన 8న చక్రస్నానం, పుష్పయాగం, ధ్వజా అవరోహణం, ఏకాంత సేవతో ఉత్సవాలు ముగుస్తాయి.



# కామాంధ బాబా మొబైల్‌లో షాకింగ్ ఫొటోలు.

## నకిలీ పత్రాలతో మోసపూరిత కార్యకలాపాలు

**టి మీడియా,సెప్టెంబర్ 30, ఢిల్లీ** :లోని ఒక ఆశ్రమంలో డజనుకు పైగా మహిళలను లైంగికంగా వేధించాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న స్వయం ప్రకటిత బాబా కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. చైతన్యానంద సరస్వతి మొబైల్ ఫోన్ నుండి పోలీసులు మహిళలతో చేసిన అనేక చాట్‌లను కనుగొన్నారు. చాట్‌లలో అతను వివిధ వాగ్దానాలతో మహిళలను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.చైతన్యానంద అలియాస్ పార్థ సారథి తన ఫోన్‌లో అనేక మంది మహిళా క్యాబిన్ సిబ్బందితో ఉన్న ఫోటోలను సేవ్ చేసుకున్నాడని పోలీసులు కనుగొన్నారు. అతను అనేక మంది మహిళల సోషల్ మీడియా ప్రొఫైల్ చిత్రాల స్క్రీన్‌షాట్‌లను కూడా సేవ్ చేసుకున్నాడు. వసంత కుంజ్‌లోని శ్రీ శారద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ అనే ప్రైవేటు నిర్వహణ సంస్థకు మాజీ డైరెక్టర్‌గా పనిచేసిన ఆయనపై దుర్భాషను ఉపయోగించడం, మహిళలకు అసభ్యకరమైన సందేశాలు పంపడం, బలవంతంగా శారీరక సంబంధం పెట్టుకోవడం వంటి ఫిర్యాదులు ఎదుర్కొంటున్నారు. మహిళా హాస్టల్‌లో రహస్యంగా కెమెరాలు ఏర్పాటు చేశాడనే ఆరోపణలు కూడా ఆయనపై ఉన్నాయి.లైంగిక వేధింపుల కేసు నమోదు అయిన తర్వాత చైతన్యానంద వారాల తరబడి పోలీసులకు దొరక్కుండా తిరిగాడు. 50 రోజులుగా పరారీలో ఉన్న అతను రెండు రోజుల క్రితం ఆగ్రాలోని ఒక హెూటల్‌లో పట్టుబడ్డాడు. అతను దర్యాప్తులో సహకరించడం లేదని, విచారణ సమయంలో అబద్ధాలు చెబుతున్నాడని పోలీసులు తెలిపారు. పక్కా ఆధారాలతో గట్టిగా అడిగితేనే అతను సమాధానమిస్తున్నట్లు సమాచారం.నకిలీ విజిటింగ్ కార్డులు, పాస్‌పోర్ట్‌లతో సహా అనేక ఇతర మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడినట్లు కూడా అతనిపై ఆరోపణలు ఉన్నాయి . అతని వద్ద నుండి పోలీసులు రెండు నకిలీ విజిటింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు, అందులో అతను ఐక్యరాజ్యసమితి, బ్రిక్స్ రాయబారిగా ఉంది. చైతన్యానంద నడుపుతున్న ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్‌లోని విద్యార్థులను లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపిస్తూ, ఒక పూర్వ విద్యార్థి ఆ ప్రైవేట్ ఇన్‌స్టిట్యూట్ యాజమాన్యానికి లేఖ రాసిన తర్వాత అతనిపై ఉన్న అభియోగాలు వెలుగులోకి వచ్చాయి. ఆ తర్వాత వైమానిక దళ అధికారి నుండి వచ్చిన ఈమెయిల్‌లో అతను విద్యార్థులను బెదిరించేవాడని, వారికి అభ్యంతరకరమైన సందేశాలు పంపేవాడని అనేక మంది విద్యార్థులు ఫిర్యాదు చేశారు.



## విద్యార్థిని ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**టి మీడియా,సెప్టెంబర్ 30, చిన్నంబావి:** చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం గ్రామానికి చెందిన మద్దిలేటి, శారద దంపతుల కూతురు వేదశ్రీ, మహేశ్వరం లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందడి చిదంబర్ రెడ్డి, విద్యార్థి వేదశ్రీ, ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వారితోపాటు శేఖర్ రెడ్డి, గోపాల్, ఇంద్రసేనా నాయుడు, బాలు, తదితరులు, పాల్గొన్నారు.

# మణుగూరులో 86% బొగ్గు ఉత్పత్తి




## మీడియా సమావేశంలో జీఎం దుర్గం రామచందర్

**టి మీడియా, సెప్టెంబర్ 30, పినపాక ప్రతినిధి:** సింగరేణి మణుగూరు ఏరియాలో సెప్టెంబర్ నెలలో 86 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జిఎం దుర్గం రామచందర్ తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉత్పత్తి లక్ష్యం 7 లక్షల56 వేల 500 టన్నులు కాగా,6 లక్షల 47 వేల,987 టన్నులు ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఏప్రిల్ నెల నుండి ప్రోగ్రెసివ్ ఉత్పత్తి నూరు శాతం సాధించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పీకే ఓసి ప్రాజెక్టు అధికారి వీరభద్రరావు, మణుగూరు ఓసి ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏరియా రక్షణ అధికారి వెంకట రామారావు, ఏజీఎం( ఐ ఈ డి ) సిహెచ్ రాంబాబు, డీజీఎం (పర్సనల్) ఎస్ రమేష్, డీజీఎం ( ఫైనాన్స్) అనురాధ, డీజీఎం ( సివిల్) శివప్రసాద్, డిప్యూటీ సీఎంఓ జ్యోతిర్మయి, పర్యావరణ అధికారి జె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# మాధారం గ్రామానికి ఎల్ఈడీ లైట్ల వితరణ

## అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపా

## - మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్

**టీ మీడియా, సెప్టెంబర్ 30, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం మాదారం గ్రామపంచాయతీకి మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్– ఉమారాణి దంపతులు రూ.15వేల విలువైన రెండు హెూర్డింగ్ ఎల్ఈడీ లైట్లను అందజేశారు.మాధారం గ్రామపంచాయతీ పరిధిలోని మాధారం,గోవింద్‌తండా గ్రామాల్లో పండుగల సందర్భంగా వినియోగించటానికి గ్రామస్తుల కోరికతో మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ లైట్లను అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడిన్కైనా నాకు అవకాశం కల్పించటంతో మాధారంను అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపానని తెలిపారు. మరింత సేవకు తనకు ప్రజాశీర్వాదం కావాలనికోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు భాగం నాగేశ్వరరావు, పాపినేని సత్యనారాయణ, కిలారి వెంకటేశ్వరావు, మంకిని చిన్న పెద్ద సైదయ్య, తుమోజు రామ్మూర్తి, కాసాని లక్ష్మీనారాయణ, కొల్లి వీరయ్య, కిలారి అప్పారావు, బట్టు సంగయ్య, పాపినేని నాగేశ్వరావు, రావుల నాగేశ్వరరావు, పూనెం ఎర్రయ్య, అజ్మీరా వెంకటేశ్వర్లు, బానోత్ శ్యామలాల్, బట్టు నరసయ్య, గుంపెనపల్లి నరసింహారావు, గుర్రం ప్రభాకర్, కుర్ర శీను, సక్రు తదితరులు పాల్గొన్నారు.



# కోటి రూపాయల విలువైన గంజాయి పట్టివేత

**టి మీడియా, సెప్టెంబర్ 30, పినపాక ప్రతినిధి:** బూర్గంపాడు మండల పరిధిలోని మొరంపల్లి బంజర ఫారెస్ట్ చెక్ పోస్ట్ సమీపంలో సోమవారం కోటి రూపాయల విలువైన గంజాయిని బూర్గంపాడు పోలీసులు పట్టుకున్నారు. గంజాయి అక్రమ రవాణా పై విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై మేడ ప్రసాద్ ఆధ్వర్యంలో మాటు వేసి మెరుపు దాడులు నిర్వహించారు. చింతూరు నుండి హర్యానాకు చెందిన హెచ్ ఆర్ 33బి హెచ్ ఆర్ 6330 కారులో తరలిస్తున్న 204 కిలోల గంజాయితో పాటు ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని, మంగళవారం పాల్వంచ సీఐ సతీష్ సీఐ సమక్షంలో మీడియాకు తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు . 1,02,46,500/- రూపాయలు ఉంటుందన్నారు. నిందితుడు హర్యానా రాష్ట్రానికి చెందిన సంజీవ్ కుమార్ తన కార్ ఓనర్ అయిన ప్రిన్స్ కుమార్ ఆదేశాల ప్రకారం చింతూరు వైపు వెళ్లి అక్కడ ప్రధాన్ ఖారా, లఖన్ హంతాల్ వద్ద గంజాయి లోడ్ చేసుకొని తిరిగి హర్యానా వెళుతుండగా పట్టు బడినట్లు తెలిపారు. ఎస్సై కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.హర్యానాకు చెందిన ప్రిన్స్ కుమార్ ,ప్రధాన్ కారా,లఖన్ హంతాల్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆర్జేసి కృష్ణ

**టీ మీడియా, సెప్టెంబర్ 30, ఖమ్మం:** దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక బుర్హాన్ పురం లో శ్రీ భవానీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,ఎస్.బి.ఐ.టి., ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ మంగళ వారం అతిథిగా హాజరై ప్రారంభించారు.తొలుత ఆయన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత లో ఆధ్యాత్మిక భావన పెంపొందుతుందన్నారు.ఆకలి తో ఉన్న వారికి అన్నదానం చేసిన కమిటీ వారిని ఆయన ఈ సందర్భం గా అభినందించారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మేకల భార్గవ్, లింగనబోయిన సతీష్, రాహుల్, ఉత్తేజ్, సన్నీకమల్, నాగబాబు, శ్రీనాథ్,సిద్ధు, కిషోర్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు..





# జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు

**టీ మీడియా, సెప్టెంబర్ 30, సింగరేణి (కారేపల్లి):** దసరా సందర్భంగా పెద్దఎత్తున జరిగే జాతరలో ఏర్పాట్ల ను డిప్యూటీ పోలీస్ కమీషనర్ ప్రసాదరావు, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ తిరుపతిరెడ్డిలు పరిశీలించారు. మంగళవారం కోటమైసమ్మ ఆలయంను సందర్శించిన వారు జాతర ఏర్పట్లపై దేవదాయశాఖ అధికారులు, ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావులతో చర్చించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపుపై సమీక్షించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పని చేయాలని డీసీపీ సూచించారు. జాతరలో నిరంతరం పోలీసు నిఘా కొనసాగుతుందన్నారు. వీరి వెంట సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై బైరు గోపి, ఆలయ అధికారులు పగడాల మోహన్‌కృష్ణ, పర్సా సాయిలలిత్ ఉన్నారు.



# ఐద్వా బతుకమ్మ బహుమతులు

## బతుకమ్మ స్ఫూర్తితో పోరాటాలు

**టీ మీడియా, సెప్టెంబర్ 30, సింగరేణి (కారేపల్లి):** బతుకమ్మ సంబరాలలో భాగంగా ఐద్వా సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు మంగళవారం బహుమతులను అందజేశారు. మాణిక్యారంలో జరిగిన బతుకమ్మ వేడుకలలో బతుకమ్మలను అందగా పేర్చి ఆట పాటలతో అలరించిన మహిళలకు ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి చేతుల మీదిగా బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి ప్రతికగా కులమతాలకు అతీతంగా బతుకమ్మ పండుగను నిర్వహిస్తారన్నారు. బతుకమ్మ వేడుకల స్ఫూర్తితో మహిళల హక్కుల సాధన, వివక్షత, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఉద్యమాలలోకి మహిళలు రావాలని కోరారు. మనువాద సిద్ధాంతాన్ని బీజేపీ సమర్ధిస్తూ మహిళల అణచివేతకు మద్దతు ఇస్తుందన్నారు.మహిళలకు సమాన హక్కులు..., మనువాదానికి వ్యతిరేకంగా ఐద్వా పోరాటాలు చేస్తుందన్నారు.ఈకార్యక్రమంలో ఐద్వా మాణిక్యారం అధ్యక్ష కార్యదర్శులు పోతర్ల సునీత, మేకల స్వరూప, నాయకురాళ్లు మేకల స్వరూపరాణి, బూసరాజు నాగమణి, అజ్మీర సునీత, భవాని, రాజమ్మ, ప్రమీల, విజయనిర్మల, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు నాయకులు వల్లపు లింగయ్య, పోతర్ల నాగేశ్వరరావు, బూసరాజు రామకృష్ణ, మేకల సురేష్, కుంచారు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# పరుశురాం పరివార్ సమావేశం

**టి మీడియా, సెప్టెంబర్ 30, పినపాక ప్రతినిధి:** బూర్గంపాడు మండలం సారపాక ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద మంగళవారం పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ముత్తవరపు రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ, గత 8 సంవత్సరాలుగా సంస్థ తరపున అనేక హిందూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేశామని, భవిష్యత్తులో కూడా మంచి మంచి కార్యక్రమాలు చేపడతా మని అన్నారు. ఈ సమావేశంలో సారపాక పట్టణ మహిళా అధ్యక్షురాలుగా తూము దేవి , ప్రధాన కార్యదర్శి గా పెరమసాని వెనీలా, ఉపాధ్యక్షురాలిగా చెని ప్రియాంక కు పదవీ బాధ్యతలు అప్పగించారు. మీ భాద్యతలను మీరు సంపూర్ణంగా నిర్వర్తించి సంస్థ యొక్క హిందూ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఆధ్యాత్మికంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సాయి కిరణ్ శర్మ , ప్రధాన కార్యదర్శి కరకు ప్రసాద్, పవన్ కళ్యాణ్, జయ, ప్రమీల, భవానీ, ఇందు, లక్ష్మీ, నాగమణి, శ్యామల, వరలక్ష్మి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాష్టమి అవతారంలో దుర్గామాత



**టీ మీడియా సెప్టెంబర్ 30 వనపర్తి బ్యూరో :** శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి వనపర్తి ఆలయంలో దసరా నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు దుర్గాష్టమి అవతారంలో దుర్గామాత గా అమ్మవారు అవతారంలో కనిపిస్తున్నారు కాబట్టి ప్రజలు శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి గుడి ఆలయం కు వచ్చి వారి కోరికలు తీరుస్తానే నమ్మకంతోనా వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము తెలిపారు భారతదేశం లోనే దుర్గామాత అంటే వాసవి అమ్మవారు అని అని పిలుస్తారు కోరిన కోరికలు తీర్చే తల్లిగా ఒక్కొక్క రూపంలో అవతారం ప్రజలకు ఇస్తారు కాబట్టి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలనీ కోరడం జరిగింది.

# యాప్‌తో రూ.8.50 కోట్లు కాజేశారు



**గోల్డ్, రియల్?ఎస్టేట్, క్రిప్టోలలో పెట్టుబడులంటూ**

**టీ మీడియా, సెప్టెంబర్ 30, నిజామాబాద్:**

పెట్టుబడులు పెట్టండి అధిక లాభాలు ఇస్తామంటే జనం గుడ్డిగా నమ్మేస్తారు. నేరగాళ్ల మాయమాటలు సులువుగా నమ్ముతున్న బాధితులు లక్షల్లో పెట్టుబడి పెడుతున్నారు. మొదట్లో బాగానే ఉన్నా తర్వాత మోసపోయామని తెలుసుకొని లబోదిబోమంటున్నారు. నిజామాబాద్ జిల్లాలో అధిక ఆదాయానికి ఆశపడి సుమారు 125 మంది రూ.8.50 కోట్లు పోగొట్టుకున్నారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను పట్టుకొని జైలుకు పంపించారు.

**మాయమాటలతో మోసం**

నిజామాబాద్‌లోని హస్మీకాలనీకి చెందిన మహమ్మద్ మోయిజ్‌ఖాన్, మహమ్మదీయ కాలనీకి చెందిన హైమద్ హసన్ బీటెక్ వరకు చదువుకున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఆన్‌లైన్‌లో వెతికి ప్రజలు ఎలాంటి మాటలు చెబితే నమ్ముతారో తెలుసుకున్నారు. ఇందులో భాగంగానే షెల్ కంపెనీలు ఏర్పాటు చేసి వాటిలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మబలికారు. ఓ యాప్ తయారు చేసి క్రిప్టో కరెన్సీ పేరిట అనేక మందితో పెట్టుబడులు పెట్టించారు. వీటితో పాటు తక్కువ ధరకు భూములు ఇప్పిస్తామని చెప్పి జిల్లాలోని 125 మంది నుంచి రూ. 8.50 కోట్లు వసూలు చేశారు.

**డబ్బులు చెల్లించకుండా ముఖం చాటేయడంతో**

ఈ వ్యవహారం దాదాపు ఏడాదిపాటు కొనసాగింది. ఈ క్రమంలోనే ఇందల్వాయికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు సైతం వీరి వలకు చిక్కారు. దుండగులు మొదట్లో కొంత లాభాలు చూపించడంతో ఆ ఉపాధ్యాయుడు ఏజెంటుగా మారారు. ఆయనతో పాటు పలువురితో పెట్టుబడులు పెట్టించాడు. అనంతరం నేరగాళ్లు డబ్బులు చెల్లించకుండా ముఖం చాటేయడంతో మోసపోయనని తెలుసుకున్న ఉపాధ్యాయుడు ఇందల్వాయి ఠాణాలో ఫిర్యాదు చేశారు.

**మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరిట యాప్**

ఈ కేసును దర్యాప్తు చేపట్టిన సీసీఎస్ పోలీసులు మోయిజ్ ఖాన్, హసన్‌ని అరెస్టు చేసి వారి బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరిట ఓ యాప్ ఏర్పాటుచేసి దిల్లీ, ముంబయి, కలబురిగిలాంటి నగరాల్లోనూ మోసాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. 125 మంది బాధితులతో ఇద్దరు నిందితులే కాకుండా వేర్వేరు వ్యక్తులు మాట్లాడినట్లు నిజామాబాద్ సీసీఎస్ ఏసీపీ నాగేంద్రచారి చెబుతున్నారు. బాధితులు తమను ఆశ్రయిస్తే ముతా సభ్యులు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందంటున్నారు.

## పేదల ఇళ్లకు రూపాయి ఫీజు

ప్రభుత్వ భూములు లేదా వివాదాస్పద స్థలాల్లో ఇళ్లు నిర్మించేందుకు అనుమతులు తీసుకున్నట్లు బయటపడితే, వాటిని రద్దు చేస్తారు. అదే విధంగా నిర్మించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

**ప్రజలకు లాభం**

రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏటా సుమారు రూ.1,500 కోట్ల వరకు ఆదాయం ఫీజుల రూపంలో వస్తోంది. ఇందులో పేదలు, మధ్య తరగతి వారు నిర్మించే చిన్న ఇళ్ల సంఖ్య ఎక్కువే. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వారికి నేరుగా లాభం చేకూరుస్తుంది. అనుమతులపై చెల్లించే ఫీజుల భారం తగ్గడంతో, ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదల కల నిజం కావడానికి ఇది సహాయపడుతుంది.

**ప్రభుత్వ సంకల్పం**

ఇంటి నిర్మాణం పేదలకు భారంగా కాకూడదు" అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానం అమల్లోకి తీసుకొచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఇకపై పేదలకు రూపాయి ఫీజుతో సులభంగా అనుమతులు లభిస్తాయి. అదే సమయంలో వాణిజ్య కట్టడాలపై మాత్రం పన్నులు, ఫీజులు యథావిధిగా ఉంటాయి.

### ఉత్తరకోస్తాలో భారీ వర్షాలు

**కొనసాగుతున్న వరద ఉద్ధృతి**

మరోవైపు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉద్ధృతి కొనసాగుతోంది. బ్యారేజ్ దిగువన వారధి వద్ద ముందస్తు చర్యల్లో భాగంగా 3 వేల ఇసుక బస్తాలను అధికారులు సిద్ధం చేసి ఉంచారు. ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరికను ప్రకటించారు. బ్యారేజ్‌లోకి 6.55 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా సముద్రంలోకి 6.39 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మరోవైపు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. సముద్రంలోకి 10.20 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేసి నదీతీర ప్రాంతానికి వెళ్లవద్దని సూచిస్తున్నారు.

**గోడ కూలి తండ్రీ కుమారుడు మృతి**

కర్నూలు జిల్లాలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఎమ్మిగనూరు మండలంలోని గుడేకల్లులో వర్షానికి నానిపోయిన ఓ ఇంటి గోడ కూలి తండ్రి, కుమారుడు మృతి చెందారు. ఈ ప్రమాదంలో నాగరాజు (47), కుమారుడు లక్ష్మీనరసింహ(17) అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. నాగరాజు తల్లి లక్ష్మి, సోదరుడు రాజుకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రీ కుమారుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.శ్రీ సత్యసాయి జిల్లా తలుపుల మండలంలో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు గండి పడింది. కదిరి మండలం పట్నం వద్ద ఏర్పాటు చేసిన అక్వి డెక్టు నుంచి ఈనెల 4న హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు కృష్ణా జలాలను విడుదల చేశారు. తలుపుల మండలంలోని పల్లోళ్లపల్లి సమీపంలోని కొండారెడ్డి చెరువు నింపేందుకు కాలువ నుంచి పైపుల ద్వారా కృష్ణా జలాలను విడుదల చేశారు. నీటి వేగం పెరగడం వల్ల పైపులు ఏర్పాటు చేసినచోట కాలువ దెబ్బతిని గండి పడటం వల్ల చెరువుకు భారీగా నీరు చేరుతోంది. కాలువ దెబ్బతిన్న విషయాన్ని స్థానికులు అధికారులకు తెలియజేశారు.

**వర్షంలోనూ దుర్గమ్మ దర్శనం**

**వర్షం కారణంగా** విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి దర్శనానికి వస్తున్న భక్తులు కాస్త ఇబ్బంది పడ్డారు. ఉచిత దర్శనం క్యూ లైన్‌లో వస్తున్న భక్తులు వానలో తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇవాళ అమ్మవారు శ్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దుర్గాష్టమి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా క్యూ లైన్లలో భక్తులు బారులు తీరారు. వర్షం వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## పేదల ఇళ్లకు రూపాయి ఫీజు

ప్రభుత్వ భూములు లేదా వివాదాస్పద స్థలాల్లో ఇళ్లు నిర్మించేందుకు అనుమతులు తీసుకున్నట్లు బయటపడితే, వాటిని రద్దు చేస్తారు. అదే విధంగా నిర్మించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

**ప్రజలకు లాభం**

రాష్ట్రంలోని 123 పట్టణ స్థానిక సంస్థల్లో ఏటా సుమారు రూ.1,500 కోట్ల వరకు ఆదాయం ఫీజుల రూపంలో వస్తోంది. ఇందులో పేదలు, మధ్య తరగతి వారు నిర్మించే చిన్న ఇళ్ల సంఖ్య ఎక్కువే. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వారికి నేరుగా లాభం చేకూరుస్తుంది. అనుమతులపై చెల్లించే ఫీజుల భారం తగ్గడంతో, ఇల్లు నిర్మించుకోవాలనుకునే పేదల కల నిజం కావడానికి ఇది సహాయపడుతుంది.

**ప్రభుత్వ సంకల్పం**

ఇంటి నిర్మాణం పేదలకు భారంగా కాకూడదు" అన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానం అమల్లోకి తీసుకొచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఇకపై పేదలకు రూపాయి ఫీజుతో సులభంగా అనుమతులు లభిస్తాయి. అదే సమయంలో వాణిజ్య కట్టడాలపై మాత్రం పన్నులు, ఫీజులు యథావిధిగా ఉంటాయి.

# ఆటో డ్రైవర్లుగా మహిళలు

**- కుటుంబ పోషణ కోసం కష్టాలు**

**టి మీడియా,సెప్టెంబర్ 30, ప్రత్యేక ప్రతినిధి :** మహిళల అందరి జీవితం అంత సాఫీగా సాగిపోదు. భర్తల్ని కోల్పోయి కొందరు, వారితో విడిపోయి మరికొందరు, భర్త మంచాన్న పడి ఇంకొందరు ఆర్థిక ఇబ్బంది పడుతుంటారు. సామాజిక, ఆర్థికపరమైన సమస్యలను పరిష్కరించుకోవడానికి వారు నానాపట్లు పడుతుంటారు. అయితే ఒడిశాకు చెందిన కొందరు మహిళలు ఆటో నడుపుతూ ఆర్థిక స్వావలంభన పొందుతున్నారు. ఆర్థిక కష్టాల్లో ఉన్న తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు.

**ఆత్మవిశ్వాసంతో ముందుకు**

సాధారణంగా ఆటోలను ఎక్కువగా పురుషులే నడుపుతారు. మహిళలు ఆటో డ్రైవర్లగా మారడం చాలా అరుదు. అయితే ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో మాత్రం పలువురు మహిళలు కుటుంబ పోషణ కోసం ఆటోను నడుపుతున్నారు. చేతిలో స్టీరింగ్, భుజాలపై బాధ్యత, పెదవులపై చిరునవ్వుతో బలమైన ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నారు. సమాజంలోని కొందరు చేసే హేళనలను దాటి గర్వంగా తమ పనిలో ముందుకు సాగుతున్నారు. మరికొందరు మహిళలు బస్సులలో గైడ్?లుగా మారి తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు.

**కొవిడ్?తో భర్త మృతి**

కొవిడ్ వల్ల భర్తను కోల్పోయిన నమిత కథ అలాంటిదే. భర్త మరణాంతరం ఏం చేయాలి? తన పిల్లల భవిష్యత్తును ఎలా నిర్మించాలి? అని నమిత ఆందోళన చెందేది. తన చేయి పట్టుకుని జీవితాంతం ఉంటాడనుకున్న వ్యక్తి మధ్యలోనే వెళ్లిపోవడంతో ఒంటరిగా మిగిలిపోయింది. ఆ తర్వాత తన అత్తింటివారితో కలిసి గంజాం నుంచి భువనేశ్వర్?కు మకాం మార్చింది. అక్కడే ఆటో డ్రైవింగ్ నేర్చుకుంది. ఇప్పుడు భువనేశ్వర్?లో ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటోంది. గత నాలుగేళ్లుగా రేయింబవళ్లు కష్టపడతూ ఆర్థిక స్వావలంభన వైపునకు అడుగులు వేస్తోంది.

**కుటుంబం కోసం జీవితం త్యాగం**

అలాగే గంజాం జిల్లాకు చెందిన పినాకి రాణి పట్నాయక్ కుటుంబం ఆర్థిక సమస్యలతో బాధపడుతోంది. పినాకి రాణికి ఇద్దరు సోదరిమణులు ఉన్నారు. వారికి వివాహం అయ్యింది. అయితే కుటుంబం కోసం పినాకి రాణి పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా జీవిస్తోంది. గత 15 సంవత్సరాలుగా భువనేశ్వర్‌లో నివసిస్తోంది. ఉద్యోగాల కోసం ఆమె చాలా చోట్ల ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఇప్పుడు ఆటోను నడుపుతూ తన కుటుంబాన్ని పోషించుకుంటోంది. స్నేహితులు, బంధువులు ఎగతాళి చేసినా అవేమి పట్టించుకోకుండా తన వృత్తిలో ముందుకు దూసుకెళ్తోంది.

**మంచాన్న పడ్డ భర్త**

అదేవిధంగా, గంజాం జిల్లాకు ప్రధాన్ అనే మహిళ భర్త కొన్నేళ్ల క్రితం ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతడు మంచం పట్టాడు. అలాంటి పరిస్థితిలో ప్రధాన్ కుటుంబ పోషణ కోసం ఆందోళన చెందింది. సొంత ఊరిని వదిలి భువనేశ్వర్?కు వెళ్లింది. పోలీస్ కావాలన్న తన లక్ష్యాన్ని పక్కనపెట్టి అక్కడ చాలా చోట్ల ఉద్యోగాల కోసం వెతికింది. చాలా ప్రయత్నం తర్వాత, ఆమెకు భువనేశ్వర్ లోని ఓ బస్సులో కండక్టర్, గైడ్ జాబ్ దొరికింది. సాధారణంగా ఎక్కువగా గైడ్?లుగా పురుషులే ఉంటారు. కానీ కుటుంబ కోసం ఆ పనిని చేసేందుకు వెనుకాడలేదు. గత ఐదేళ్లుగా ప్రధాన్ బస్సులో కండక్టర్?గా పనిచేస్తోంది. ముఖ్యంగా బస్సులో కండక్టర్?గా



పనిచేయడం చాలా కష్టం. ప్రతిరోజూ వేర్వేరు వ్యక్తులు బస్సులో ప్రయాణిస్తారు. చాలా మందితో వాదనలు జరుగుతాయి. కానీ ఇలాంటి అవాంతరాలు ఉన్నప్పటికీ కుటుంబం కోసం ఈ పనిని చేస్తున్నానని ప్రధాన్ చెప్పింది.

**ఇతరులకు ప్రేరణగా**

సాధారణంగా, మహిళలు ఆటోలు నడపడం చాలా అరుదు. మొదట్లో ఆటో నడపడానికి, కండక్టర్ ఉద్యోగం చేయడానికి అందరూ వెనకాడుతారు. అయితే పరిస్థితుల వల్ల ఈ వృత్తిని చేపట్టాల్సి వస్తుంటుంది. ఆటో డ్రైవర్, కండక్టర్?గా ఉన్నప్పుడు చాలా సందర్భాలలో మహిళలు వేధింపులను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. తమ కుటుంబం కోసం అలాంటి ఇబ్బందుల్ని తట్టుకుని పోరాటం చేస్తున్నారు నమిత, పినాకి రాణి, ప్రధాన్ వంటి మహిళలు. పురుషుల కంటే తామేమి తక్కువ కాదని, మహిళలు ప్రతీ పనిని చేయగలరని నిరూపిస్తున్నారు. నారీమణులు తమ మదిలో ఉన్న భయాలను వీడి, మనోధైర్యాన్ని పెంచుకుంటే వారికి ప్రతిదీ సాధ్యమవుతుందని చేతల్లో చేసి చూపించారు.

# రూ.100కే వారసత్వ రిజిస్ట్రేషన్

**- లక్షలాది కుటుంబాలకు లాభం**



**టి మీడియా,సెప్టెంబర్ 30, అమరావతి బ్యూరో :**

రాష్ట్రంలో భూమి కలిగిన పట్టాదారుల్లో లక్షలాది మంది జీవించి లేరు. కానీ వారి పేర్లతోనే ఇప్పటికీ పట్టాలు కొనసాగుతుండటం రైతులకు పెద్ద సమస్యగా మారింది. వెబ్‌ల్యాండ్ రికార్డుల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 85,41,002 మంది పట్టాదారులు ఉన్నారు. వారిలో 3,91,405 మంది ఇప్పటికే మరణించారు. అంటే మొత్తం పట్టాదారుల్లో 4.58% మంది జీవించి లేరు. ఈ భూములు వారసుల అనుభవంలోనే ఉన్నప్పటికీ వారి పేర్లతో బదిలీ కాలేదు.

జిల్లాల వారీ పరిస్థితి అల్లూరి సీతారామరాజు జిల్లాలో 6.92%, అన్నమయ్య జిల్లాలో 6.69%, చిత్తూరు, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 6.44%, విజయనగరం, తిరుపతి జిల్లాల్లో 6.15% చొప్పున మృతుల పేర్లతోనే పట్టాలు ఉన్నాయి. కుటుంబ పెద్ద చనిపోయి ఏళ్లయినా వారసులు ఆస్తిని తమ పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకోకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి.

**ఎందుకు రిజిస్ట్రేషన్ కాలేదు?**

ప్రస్తుతం వారసత్వ భూములను రిజిస్టర్ చేయించుకోవాలంటే 1% స్టాంపు రుసుము చెల్లించాలి. దశాబ్దాలుగా తమ వద్దే ఉన్న భూములకు మళ్లీ రుసుము కట్టాలన్న ఆవశ్యకతేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. కొందరికి రుసుము భరించే స్థోమత లేకపోవడం, కుటుంబసభ్యుల మధ్య వాటాల సమస్యలు తేలకపోవడం వల్ల రిజిస్ట్రేషన్లు ముందుకు సాగలేదు. ఇదే కారణంగా పంట రుణాలకు, సంక్షేమ పథకాలకూ రైతులు దూరమవుతున్నారు.

**ప్రభుత్వ నిర్ణయం**

ఈ సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. రూ.10 లక్షల లోపు విలువైన ఆస్తులకు రూ.100, రూ.10 లక్షల పైబడితే రూ.1,000 మాత్రమే స్టాంపు రుసుము కట్టించి రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రతిపాదన చేశారు. ఈ విధానం త్వరగా అమలైతే లక్షలాది కుటుంబాలకు లాభం చేకూరుతుంది.

**రిజిస్ట్రేషన్ ఎక్కడ?**

ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లోనే వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించాలని ఆలోచిస్తోంది. అయితే అక్కడ సిబ్బందికి శిక్షణ, కంప్యూటర్లు, పరికరాలు అవసరం అవుతాయి. వారానికి ఒక్కటి లేదా రెండు మాత్రమే జరిగే రిజిస్ట్రేషన్ల కోసం ఈ వ్యయం చేయాలా అన్న సందేహం రెవెన్యూ వర్గాల్లో ఉంది. పైగా సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసినా మళ్లీ సబ్‌రిజిస్ట్రార్ ఆమోదం తప్పనిసరి అవుతుంది. కాబట్టి నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయడం సులభం అన్న అభిప్రాయమూ ఉంది.

**ఫిర్యాదులు పెరుగుతున్నాయి**

గత ఏడాదిలోనే వారసత్వ భూముల రిజిస్ట్రేషన్‌లపై ప్రభుత్వానికి 55 వేల ఫిర్యాదులు అందాయి. కుటుంబ సభ్యుల మధ్య వాటాల పంపిణీ ఎటూ తేలకపోవడంతో పాటు, పలువురు పేర్ల మార్పు పట్ల నిర్లక్ష్యం చూపడం వంటి కారణాలతో ఈ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.

**సీఎం నిర్ణయం అమలైతే ప్రయోజనాలు**

ఈ ప్రతిపాదన అమలైతే రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన సాధ్యమవుతుంది. రైతులు సులభంగా పంట రుణాలు పొందగలరు. సంక్షేమ పథకాలకు అర్హత సాధిస్తారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఇది పెద్ద ఊరట కలిగించే నిర్ణయం కానుంది. మృతుల పేర్లలో ఉన్న పట్టాలను వారసుల పేర్లతో బదిలీ చేస్తే ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వం తీసుకున్న తక్కువ రుసుము రిజిస్ట్రేషన్ పథకం త్వరగా అమలైతే రైతుల సమస్యలు గణనీయంగా తగ్గి, వ్యవసాయ రంగంలో మరింత పారదర్శకత చోటుచేసుకుంటుంది.

# పోలీస్ కార్యాలయంలో ఆయుధాల పూజ

**-పాల్గొన్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**టీ మీడియా సెప్టెంబర్ 30 వనపర్తి బ్యూరో :**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దుర్గా మాత ఆశీస్సులతో శాంతియుత వాతావరణంలో జరుగాలి.నిరంతరం ప్రజా సేవలో జీవించే జిల్లా పోలీసులకు శాంతి భద్రతల పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసులు సఫలీకృతం అవ్వాలని నవరాత్రుల సందర్భంగా దుర్గాదేవి అనుగ్రహంతో విజయం వరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.మంగళవారం దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విజయదశమి పర్వదినం సందర్భంగా నవరాత్రి వేడుకల్లో దుర్గాష్టమి సాయుధ దళ పోలీసుకార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ వారి సతీమణి అపర్ణ మరియు పోలీసు అధికారులతో కలిసి పోలీసులు విధులలో వినియోగించే ఆయుదాలకు, మరియు వాహనాలకు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే ఆయుధాలకు, వాహనాలకు, ఎలాంటి ఆటంకం,అవరోదం లేకుండా ఉండాలని బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణాల మధ్య పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాలను నియంత్రించడంలో జిల్లా పోలీసు శాఖ సఫలీకృతం అవ్వాలని, దుర్గా మాత కరుణ కటాక్షాలు జిల్లా పోలీసులకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ పోలీసు ఆయుధాలకు వాహనాలకు పూజలు నిర్వహించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిషలు ప్రజలకు అందుబాటులో ఉండి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకొనేలా దుర్గా మాత కరుణా, కటాక్షాలు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు పోలీసువారిపై ఉండాలని ఎస్పీ, కోరారు. ఎస్పీ గారు జిల్లా పోలీసు అధికారులకు,సిబ్బందికి, ప్రజలకు వారి వారి



జీవితాలలో ఈ విజయదశమి శాంతి సౌభాగ్యాలను విలసిల్లేలా ఆ దుర్గమ్మ ఆశీస్సులు అందించాలని దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వారి సతీమణి తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, బండి అపర్ణ, వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి , వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు,వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ,రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, వినోద్, పాల్గొన్నారు.

## శ్రీలంక జైల్లో మత్స్యకారులు

భారత కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళితో మాట్లాడి పరిస్థితిని వివరించారు. ఎప్పటికప్పుడు దిల్లీలోని విదేశాంగశాఖ అధికారులను సంప్రదించి మత్స్యకారుల విడుదలకు చర్యలు తీసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారు. శ్రీలంకలోని భారత దౌత్య అధికారులు విస్తృత సంప్రదింపులు జరిపి, మత్స్యకారుల తరపున న్యాయపోరాటం చేసి వారిని విడిపించారు. గురువారం నలుగురు మత్స్యకారులు జైలు నుంచి విడుదలకాగా బోట్లలో సముద్రమార్గంలో ఇవాళ కాకినాడ చేరుకున్నారు. జైలులో ఇబ్బందులు పడ్డామని బయటకు వస్తామని అనుకోలేదని అక్కడి అధికారులు బాగానే చూసుకున్నారని అన్నారు. సొంత ప్రాంతానికి రావడంతో భావోగ్వేదానికి గురయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కొండబాబు, ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ స్థానికులు కాకినాడ చేరుకున్న మత్స్యకారులకు స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం సహకారంతో క్షేమంగా విడుదలయ్యామని మత్స్యకారులు ఆనందం వ్యక్తం చేశారు.

**హర్షం వ్యక్తం చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**

నలుగురు మత్స్యకారులు కాకినాడ చేరుకోవడం పట్ల వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి, వారిని విడుదల చేసేందుకు అచ్చెన్న ఎంతో కృషి చేశారు. సముద్రమార్గం ద్వారా వారు సురక్షితంగా కాకినాడకు చేరుకునేలా అచ్చెన్నాయుడు ఏర్పాట్లు చేయించారు. కాకినాడ చేరుకున్న మత్స్యకారులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. చేపల వేట సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మత్స్యకారులకు మంత్రి అచ్చెన్న సూచించారు.

**సమస్యల పరిష్కారానికి కమిటీ: డిప్యూటీ సీఎం**

మరోవైపు కాకినాడ జిల్లా ఉప్పాడలో మత్స్యకారుల ఆందోళనపై డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పందించిన సంగతి తెలిసిందే. రసాయన పరిశ్రమల వ్యర్థాలతో తమ జీవనోపాధిపై ప్రభావం పడుతున్నట్లు ఉప్పాడ మత్స్యకారులు చేపట్టిన ఆందోళన, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని చెప్పారు. ఈ మేరకు పవన్ గతంలోనే ఓ ప్రకటన విడుదల చేసిన విషయం విధితమే. ప్రస్తుత పరిస్థితుల మూలంగా మత్స్యకార కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోగలనని పవన్? కళ్యాణ్? తెలిపారు.

# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

**- రెండో ప్రమాద హెచ్చరిక జారీ**

**టీ మీడియా, సెప్టెంబర్ 30, భద్రాచలం :** ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. సాయంత్రం ఐదు గంటలకు గోదావరి నీటిమట్టం 50 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. ఈరోజు ఉదయం గోదావరి నీటిమట్టం 48 అడుగులు దాటడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటిమట్టం పెరగడంతో భద్రాచలం నుంచి పలు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు స్నాన ఘట్టాల ప్రాంతం వద్ద గోదావరి నీటిమట్టం ఉధృతంగా ప్రవహించడంతో విద్యుత్ స్తంభాలు, స్నాన కట్టాల వద్ద మెట్లు వరదనీటిలో మునిగాయి. కళ్యాణ కట్ట భవనం వరకు వరద నీరు చేరాయి. నీటిమట్టం ఉధృతంగా పెరగడంతో గోదావరి నదిలో స్నానాలు ఆచరించే భక్తులు నదిలోనికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఏడాది ఐదో సారి గోదావరి వరదలు రావడంతో వివిధ రహదారులు మూసివేయడంతో లోతట్టు ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు మిర్చి పత్తి పంటల వద్దకు వరద నీరు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ : నిన్న ఉదయం గోదావరి నీటిమట్టం 43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసారు. ఈరోజు ఉదయం 48 అడుగులను దాటడంతో రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నీటిమట్టం పెరగడంతో చర్ల దుమ్ముగూడెం వాజేడు వెంకటాపురం మండలాలకు వెళ్లే ప్రధాన రహదారిపై దుమ్ముగూడెం మండలం తూరుబాక వద్ద వరద నీరు చేరడంతో ఆయా మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి.భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు : ముంపు మండలాలకు వెళ్లే రహదారిపై మురుమూరు గ్రామం వద్ద నీరు చేరడంతో కూనవరం వీఆర్ పురం చింతూరు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు భద్రాచలం స్నాన ఘట్టాల వద్ద వరద ప్రవాహం పెరిగింది. నదిలో ప్రస్తుతం 11లక్షల 67,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. నీటిమట్టం



పెరగడంతో స్నానఘట్టాల ప్రాంతం వద్ద చాలా మెట్లు వరద నీటిలో మునిగాయి. నదిలో స్నానాలు ఆచరించే భక్తులు నది లోపలికి వెళ్లవద్దని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ముందు జాగ్రత్త చర్యగా నది వద్ద లాంచీలను పడవలను గజ ఈతగాలను సిద్ధంగా ఉంచారు. ఈ సీజన్?లో ఇప్పటికి వరకు 3 సార్లు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మహారాష్ట్రలో భారీ వర్షాలకు తోడు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురుస్తున్న వానలు, ఎగువ నుంచి వస్తున్న వరదతో నీరంతా గోదావరిలోకి చేరుతోంది. ప్రస్తుతం తెలంగాణలోని అన్ని డ్యాములు నిండుకుండలా మారాయి. వచ్చిన నీటిని వచ్చినట్లుగా దిగువకు వదిలిపెడుతున్నారు.

# పకడ్బందీగా ఎన్నికలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా, సెప్టెంబర్ 30, ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి రాష్ట్రంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలను రెండు విడతలలో, గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు విడతలలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషనర్ షెడ్యూల్ విడుదల చేసిందని, అదే ప్రకారం ఖమ్మం జిల్లాలో ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున గ్రామీణ ప్రాంతాల్లో ఎం.సి.సి. కోడ్ అమలు కావడం జరుగుతుందని అన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 20 మండలాల్లో 571 గ్రామ పంచాయతీలు, 5214 వార్డులు, 99 షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, 461 నాన్ షెడ్యూల్డ్ ప్రాంతం గ్రామ పంచాయతీలు, జిల్లా వ్యాప్తంగా 5214 గ్రామ పంచాయతీ పోలింగ్ స్టేషన్లు, 737 పోలింగ్ లోకేషన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎం.సి.సి. కోడ్ అమలులో భాగంగా 20 ఎఫ్.ఎస్.టి, 16 ఎస్.ఎస్.టి. టీములను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 20 జెడ్పిటిసి స్థానాలకు 4 ఎస్టీ, 4 ఎస్సీ, 8 బీసీ, 4 అన్ రిజర్వ్డ్ క్యాటగిరి కేటాయించామని, 283 ఎంపీటీసీ స్థానాల్లో 50 ఎస్టీ, 58 ఎస్సీ, 103 బీసి, 72 అన్ రిజర్వ్డ్ క్యాటగిరి కేటాయించామని, 20 ఎంపీపీ స్థానాల్లో 5 ఎస్టీ , 4 ఎస్సీ, 8 బీసి, 3 అన్ రిజర్వ్డ్, 571 గ్రామ పంచాయతీ స్థానాలకు 171 ఎస్టీ , 110 ఎస్సి, 190 బీసీ, 100 అన్ రిజర్వ్డ్ క్యాటగిరిలో కేటాయించామని అన్నారు.జులై 10 వరకు నమోదు అయిన ఓటర్ల వివరాల ప్రకారం పురుషులు 3,88,243, మహిళలు 4,14,425, ఇతరులు 22 మంది కలిపి మొత్తం 8,02,690 మంది ఓటు వేసే అవకాశం ఉందని, ప్రతి విడతలో గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ కు అనుగుణంగా నామినేషన్, పరిశీలన, పోలింగ్ తేదీలు నిర్ణయించామని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు



ఉన్నాయో లేదో చెక్ చేస్తున్నారని, పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయిస్తామని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.స్క్రూటినీ చేసిన తర్వాత అప్పీల్ కు అవకాశం కల్పించి డిస్పోజల్ కొరకు ఒక రోజు కేటాయించడం జరిగిందని, సోమవారం నుండి ఎం.సి.సి. అమలులోకి రావడం జరిగిందని, ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, పోలీస్ బందోబస్తు కూడా తగినంతగా ఉన్నదని, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన

సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. వారికి ఆహారం, నీళ్లు అందలేదు. అంతేకాకుండా విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలు ప్రాంతాల్లో ఆగింది. వాటికి అనుమతి లేకపోవడం లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. విజయ్?కు వచ్చిన ప్రజలకు ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను టీవీకే అధినేతతో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది' అని పోలీసులు తెలిపారు.

## తెలంగాణలో ఎన్నికల కోడ్

కల్పించవచ్చు. కొత్త పనిని ప్రారంభించకూడదు. కరవు, వరదలు, తెగుళ్లు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే బాధిత ప్రజలకు సహాయాన్ని ఎస్ఈసీ అనుమతితో ప్రభుత్వం నిర్వహించాలి. రూ.50 వేలకు మించి నగదుతో జాగ్రత్త : తెలంగాణలో స్థానిక ఎన్నికల కోడ్? అమల్లోకి రావడంతో అధికారులు తనిఖీలు ప్రారంభించారు. సోమవారం పోలీసులు, ఆబ్కారీ అధికారులు జాతీయ, రాష్ట్ర, జిల్లా రహదారులపై వాహనాలను సోదా చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఒక వ్యక్తి రూ.50 వేల నగదు మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుంది. అంతకన్నా ఎక్కువ డబ్బు ఉండి దానికి సంబంధించిన సరైన పత్రాలు లేకపోతే దానిని పోలీసులు సీజ్? చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేస్తారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్ల వంటి ముఖ్యమైన అవసరాలకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లేవారు సరైన ఆధారాలు దగ్గర ఉంచుకుని అధికారులకు చూపాలి. తనిఖీల సమయంలో ఆధారాలు చూపలేకపోయినా, తర్వాతా ఈ పత్రాలను సమర్పిస్తే జప్తు చేసిన డబ్బును తిరిగి ఇస్తారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్? అమల్లోకి వచ్చినందున నగదు రవాణాపై నిబంధనలు పాటించాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. మంగళవారం నుంచి బస్సుల్లోనూ పోలీసులు తనిఖీలు చేపట్టనున్నారు.